జగనన్న సురక్ష సర్వే పరిశీలన

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను శుక్రవారం ఈఓఆర్డి కేజీఎస్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్ల ద్వారా ఇంటింటికి తిరుగుతూ జగనన్న సురక్ష సర్వే ఎలా నిర్వహిస్తున్నారు ప్రత్యక్షంగా గమనించారు. సర్వే సమయంలో గృహస్తుల నుండి సేకరించ వలసిన వివరాలను, అడిగి తెలుసుకోవాల్సిన అంశాలను గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటరీ సిహెచ్ భవాని, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

టీడీపీ ఓట్లను తొలగించడంలో వైసీపీ కుట్ర

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించడంలో వైసిపి కుట్ర పన్నుతుందని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఓటర్లు జీవనోపాధి కోసం వలసలు పోతుంటారని ఇటువంటి ఓట్లను వైసీపీ ప్రభుత్వం తొలగిస్తుందని, దొంగ ఓట్లను వందల్లో చేర్పిస్తుందని కలెక్టర్ దినేష్ కుమార్‌కు ఉగ్ర శుక్రవారం వినతిపత్రం అందించారు. ఒకే ఇంట్లో ఉండే ఓటర్లను వేర్వేరు బూతులో ఓటు విభజించడంతో ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి ఆధారాలతో సహా తీసుకువెళ్లారు. ఓటర్ల నమోదు తొలగింపు వైసిపి ఆకుతోకు పాలు పడుతుందని దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఓటర్ జాబితాలో మరణించిన ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని కోరారు.

అర్ధరాత్రి తుపాకితో సచివాలయ ఉద్యోగి హల్‌చల్

- రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం మూలపల్లె గ్రామంలో ఓ సచివాలయ ఉద్యోగి తన తుపాకీతో హల్ చల్ చేసిన విషయం పాఠకులకు విధితమే. కొమరోలు మండలంలోని రాజుపాలెం గ్రామ సచివాలయం పరిధిలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పాలుగుల్ల మోహన్‌రెడ్డి తన లైసెన్సుడ్ తుపాకీతో బుధవారం అర్ధరాత్రి తుపాకీ చూపించి భయపెడుతు ండటంతో ఏకమైన గ్రామస్తులు మోహన్‌రెడ్డిని పట్టుకొని ఓ స్తంభానికి కట్టివేసి దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై సుబ్బరాజు తన సిబ్బందితో మూలపల్లె గ్రామానికి చేరుకొని తుపాకిని స్వాధీనం చేసుకుని మోహన్‌రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సచివాలయ ఉద్యోగి మోహన్‌రెడ్డి మూలపల్లె గ్రామానికి చెందిన మహిళ కంప్లైంట్ చేయడంతో డీఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి ఈరోజు సాయంత్రం గిద్దలూరు కోర్టులో రిమాండ్ కు పంపనున్నట్లు ఎస్సై సుబ్బరాజు తెలిపారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి..

విశాలాంధ్ర-దొనకొండ: ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పని సరిగా చేయాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మరియు దర్శి నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఈఆర్ఓ) ఎంవీఎస్ కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో ఆయన శుక్రవారం సమావేశమయ్యారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. జూలై 21 నుండి ఆగష్టు 21 వరకు ఇంటింటికి తిరిగి నిష్పక్షపాతంగా సర్వే చేపట్టాలని, ఒకే ఇంటి నంబర్‌పై డబుల్ ఎంట్రీ చేయరాదని, అలాంటివి గుర్తించి సరి చేయాలన్నారు. అక్టోబరు 28, 29, నవంబర్ 18, 19 తేదిల్లో ప్రత్యేక క్యాంపు ఉంటుందని, బీఎల్ఓలు తప్పని సరిగా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ యం.సువర్ణ, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ దేవప్రసాద్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లతో వినియోగదారులకు ముప్పు

విశాలాంధ్ర-దొనకొండ: స్మార్ట్ మీటర్లతో వినియోగదారులకు ముప్పు పొంచి ఉందని సీపీయం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం పడుతుందన్నారు. స్మార్ట్ మీటర్లతో సామాన్యులను దోచి అధానీ తదితర కార్పోరేటర్ల జేబు నింపుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ధరలు పెంచబోమనే హామీని విస్మరించి సామాన్యుల నడ్డి విరుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కుందుర్తి అనిల్, కె.కిరణ్‌కుమార్, కురవటి రామయ్య, మేళం ఉదయ్, సంతోష్, యం. అంజిబాబు, శ్రీకాంత్, జల్లయ్య, సుబ్బయ్య తదితరులున్నారు.

బోధనంపాడులో 'పొలంబడి'

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని బోధనంపాడు గ్రామ సచివాలయంలో శుక్రవారం ఉదయం రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఎఫర్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో కూరగాయ రైతులకు పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నుంచి శివ సైంటిస్ట్ మాట్లాడుతూ మొదటిగా కూరగాయలు పండించే రైతులు విత్తన శుద్ధి చేసుకుని నేలను పచ్చిరొట్టె ఎరువులతో నేలంతా కలయదున్నాలి. కూరగాయలు రెండు క్వింటాల వరకు పాడుకాకుండా ఎలా నిల్వ చేసుకోవాలో వీడియో ద్వారా రైతులకు అర్థమయ్యే విధంగా చేయించారు. రిలయన్స్ ఫౌండేషన్ టీం ఎఫర్ట్ టీం సర్వే సర్ రెడ్డి నవీన్ జెస్సి గ్లోరీ లక్ష్మీరెడ్డి విఏఏ అనురాధ బోధనంపాడు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమాలు జిల్లా వ్యాపితంగా విజయవంతమయ్యాయి. జిల్లాలోని అన్ని నియోజక వర్గ కేంద్రాలలో, మండల కేంద్రాలలో వామపక్ష పార్టీలు ధర్నాలు నిర్వహించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ఆలోచన విరమించుకోవాలని, విద్యుత్ అదనపు భారాలు మోపటం ఆపాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని, పేద దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు.

- వాడుకున్న విద్యుత్ కంటే అదనపు భారాలే ఎక్కువ
- స్మార్ట్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- రాజన్న పాలనకు తూట్లు పొడుస్తున్న జగన్ ప్రభుత్వం
- అదానీ, అంబానీలకు అనుకూలంగా విద్యుత్ సంస్కరణలు
- స్మార్ట్‌మీటర్ల పేరుతో 10 సంవత్సరాలు అదనపు విద్యుత్ భారాలు దారుణం
- స్పందించకుంటే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని హెచ్చరిక
- విజయవంతంగా వామపక్ష పార్టీల విద్యుత్ భారాల నిరసన ధర్నా

- విశాలాంధ్ర, ఒంగోలు :

విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కళ్ళ కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీలు అంటూ విద్యుత్ చార్జీలు పెంచి, మరోపక్క స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అంటూ సామాన్య ప్రజలను నిలువునా ముంచేందుకు ప్రయత్నం చేస్తుందని వామపక్ష పార్టీల నాయకులు ధ్వజమెత్తారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్‌కు 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్‌కు మరో 20 పైసలు వంతున మొత్తానికి ఒక్క యూనిట్‌కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన బండ మోపిన విధానాలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోడివైఖరిని విడనాడాలని అన్నారు. విద్యుత్తు రంగాన్ని ఆదాని తదితర బడా కార్పొరేట్ కంపెనిలకు కట్టబెడు తున్నారని, రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్యవసాయానికి అందించే మొత్తం విద్యుత్తు తయారు చేసే ఒప్పందం ఆదాని చేసుకున్నారని, విదేశాల బొగ్గు సరఫరా చేసేది, బొగ్గు రవాణా చేసే ఓడరేవులు అధానీ చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెని ఆదానీనే ప్రారంభించారని అన్నారు. విద్యుత్ రంగం మొత్తం ఆదోని కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్లిపోతుందని ప్రభుత్వాలు వారికి దోచిపెడుతున్నారన్నారు. రాజకీయ అవినీతిపరులు కార్పొరేట్లు పాలకులు కుమ్మక్కై రెండు, మూడు రూపాయల కొనాల్సిన విద్యుత్ యూనిట్ బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నారని, రూ.1200 కోట్లు అప్పనంగా చెల్లించారని విమర్శించారు. రేపో మాపో సర్దుబాటు చార్జీల పేరుతో మళ్లీ భారం ప్రజలపై వేస్తారన్నారు. గత ఏప్రెల్,మే నెలల్లో వచ్చిన విద్యుత్ బిల్లులు ప్రజలకు ఆందో ళనలకు గురిచేస్తుందన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ తయారీ సంస్థలు, బొగ్గు దిగుమతి చేసుకునే వ్యవస్థ అదానీ చేతుల్లో ఉందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించే అవకాశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదానీకే అప్పగించే ఆలోచనలో వుందన్నారు. ఇదే జరిగితే రానున్న కాలంలో విద్యుత్ వినియోగం ప్రజలకు మరింత భారం అయ్యే అవకాశవం వుందన్నారు. వినియోగదారునికి విద్యుత్ ముట్టుకునేకంటే, విద్యుత్ బిల్లులు పట్టుకుంటే ఎక్కువ షాక్ కొట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. వినియోగదారునిపై సర్ చార్జీలు, ట్రూప్ చార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు వంటి ఐదు రకాల చార్జీలు వేసి వినియోగదారులను ఇబ్బందులకు గురిచేయటం తగదన్నారు. ఎస్సీ కాలనీలలో దళితులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం మంగళం పాడుతుందన్నారు. విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని హామీ ఇచ్చిన జగన్ అందుకు విరుద్దంగా ఏడు సార్లు విద్యుత్ బిల్లుపెంచారని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపటమే జగన్‌ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. విభజిత రాష్ట్రంలో, కరోనాతో ఆర్ధికంగా చితికిపోయిన ప్రజలపై మరింత ధరల భారాలు వేయటం రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే మరో బషీర్‌బాగ్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పివిఆర్ చౌదరి, ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్‌డి సర్దార్, కోసూరి వెంకటేశ్వర్లు, కల్లూరి లక్ష్మయ్య, ఎల్‌బిసి సుబ్బారావు, సుభాన్‌నాయుడు, వెంకట్రావు, కైలా అజయ్, నరశింహం, కారుమూడి నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, జిల్లా నాయకులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, సీపీఐ ఎంఎల్ నాయకులు లలితకుమారి, ఎంఎస్ సాయి, కొంగర నరశింహం పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు కార్చూరి లింగయ్య

విశాలాంధ్ర-త్రిపురాంతకం : కార్చురి లింగయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసిందే ఆయన పెదకర్మ సందర్భంగా సమస్తన్న సభ ఆయన స్వగ్రామమైనటువంటి గాంధీనగర్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్మరణ సభకు ప్రకాశం జిల్లా కార్యసిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాసులు. ముఖ్యఅతిథిగా హాజరై కార్చూర్ లింగయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లింగయ్య కమ్యూనిస్టు పార్టీలో కీలకంగా కమ్యూనిస్టు పార్టీ ఆదర్శాలకు కట్టుబడి ఒక నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు అని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి లింగయ్య లాంటి కమ్యూనిస్టులు ఉండబట్టే ఈరోజు కమ్యూనిస్టు పార్టీ బ్రతకలిగిందని నమ్మిన సిద్ధాంతం కోసం తమ చివరి శ్వాస వరకు ఒకే రాజకీయ పార్టీలో ఉండి పనిచేసినటువంటి వ్యక్తి లింగయ్యని ఈ ప్రాంతంలో అయ్యగానుపల్లి భూ పోరాటంలో గాని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు సాధనలో గాని ఆ గ్రామంలోని మంచినీటి సమస్య రేషన్ కార్డులు తదితర సమస్యల కోసం పోరాటం నడిపిన టువంటి వ్యక్తి లింగయ్యని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యల పరిష్కారమైన నాడే లింగయ్య ఆశయ సాధన కోసం మన అందరము కంకణబద్ధులమై పనిచేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బి రఘురాం పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం సిపిఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ఎర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు మన్నే సాంబశివరావు పిట్టముడుచు నాగేశ్వరరావు,గాంధీనగర్ కార్యదర్శి మన్యం శివ నారాయణ మాజీ కార్యదర్శి మన్యం తిరుపతయ్య కురేటి అచ్చమ్మ ఎస్కే నూర్జహాన్, పలుకూరి రంగ లచ్చమ్మ, నరసింహులు బంగా రం, భూలక్ష్మి, పుల్లమ్మ, చిన్నమ్మి పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

విశాలాంధ్ర-కనిగిరి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం దర్శి చెంచయ్య భవన్లో ఆదర్శ వివాహం జరిగింది. కనిగిరి పట్టణములో పాతూరుకు చెందిన సయ్యద్ ఖాసింపీరా -మహారున్ దంపతుల కుమార్తె సయ్యద్ మొబీనా, హనుమంతునిపాడు మండలం వీరరామపురం గ్రామానికి చెందిన మచ్చ కోటేశ్వరరావు-లక్ష్మి దంపతుల కుమారుడు మచ్చ వినయ్ కుమార్‌ల ఆదర్శ వివాహం జరిగింది. వధువు సయ్యద్ ముబీన, వరుడు మచ్చ వినయ్ కుమార్ కనిగిరిలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుకుంటూ ప్రేమించుకున్నారు. ఇద్దరి ప్రేమను పెద్దవాళ్లతో చెప్పి ఒప్పించుకొని ఆదర్శ వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి హాజరైన వధూవరుల తల్లిదండ్రులతో పాటు బంధుమిత్రులు, సిపిఐ పార్టీ నాయకులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి పందిటి మోహన్, సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు, ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐ వైఎఫ్ నాయకులు పవన్ కుమార్ తోపాటు వీరరామపురం గ్రామానికి చెందిన సర్పంచ్ ఆళ్ల శివ నారాయణ, రిటైర్డ్ టీచర్ మచ్చ వెంకటేశ్వర్లు, ఏఎంసి డైరెక్టర్ కొంటెపోగు రాబర్ట్, గోన కాంతారావు, కోటగుళ్ల సర్పంచ్ గాలం రామకృష్ణా బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఎలక్టోరల్ రోల్స్ నవీకరణ

విశాలాంధ్ర-కురిచేడు : మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దరిశి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అధ్యక్షతన ఎలక్టోరల్ రోల్స్ నవీకరణ అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వాటర్ జాబితా నందు సవరణలు చేయుట 100 సంవత్సరాలు పైబడిన వారి జాబితా తయారు చేయుట ఒకే ఇంటి నెంబర్ నందు పదిమంది కన్నా ఎక్కువ ఉన్నట్లయితే అట్టి వారి జాబితా తయారు చేయుట ఇంటి నెంబరు తప్పుగా నమోదు కాబడిన వారి జాబితా తయారు చేయుట ఇంటి నంబర్లు తప్పుగా నమోదు కాపాడిన వారి జాబితా తయారు చేయుట సరిగా లేని ఫోటోలు గుర్తించి సవరించుట డూప్లికేట్ ఓటర్‌లోనే గుర్తించుట చనిపోయిన, బదిలీ అయినా వారి ఓటర్లను గుర్తించి వారి జాబితా తయారు చేయుట పిడబ్ల్యుడి ఓటర్లను గుర్తించి జాబితా తయారు చేయుట స్పెషల్ కాంపైన్ 28 అక్టోబరు 23 నుండి 29 అక్టోబర్ 23 మరియు 18 నవంబరు 23 నుండి 19 నవంబర్ 23 నిర్వహించుట ఓటర్ల జాబితాపై బీఎల్ఓ లకు పూర్తి అవగాహన కలిగించుట ఎవరైనా ఓటర్‌ను తొలగించాల్సి వస్తే ఈసీ ఐ నాన్స్ గైడ్ లెన్స్ ఇంట్రక్షన్ ప్రకారం ప్రాపర్ ప్రొడ్యూస్ ఫాలో అయి తొలగించాలి అని బిఎల్ఓ లకు సూపర్వైజర్‌కి ఏఈఆర్ వోలకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఎలక్ట్రోలల్ రోల్స్ చేర్పులు తొలగింపులు మార్పుల విషయములో నిష్పక్షపాతంగా పనిచేయాలని బిఎల్ఓలకు సూపర్వైజర్లకు సూచించారు.

వైఎస్సార్ ఉచిత పంటల బీమా

విశాలాంధ్ర-కురిచేడు : మండలములో 2022వ సంవత్సరం ఖరీఫ్ పంట కాలములో కంది పంట వేసి రైతు భరోసా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులు విఏఏ దగ్గర ఈ పంట నమోదు చేయించుకున్న రైతులకు డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం పంటల దిగుబడి ఆధారంగా బీమా పరిహారం వర్తించిందని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ పి మధుబాబు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మండలములోని కంది పంట వేసి ఈ పంట నమోదు చేసుకున్న రైతుల మండలంలో మొత్తం 4150 మందిగా ఉన్నారని మండలంలో సుమారు విస్తీర్ణము 10,000 ఎకరాలకు పైగా ఉందని దీనికి సంబంధించి 9 కోట్ల 86 లక్షల 77 289 రూపాయలు కురిచేడు మండలానికి వచ్చినట్లు ఏవో తెలియజేశారు. ఈ జాబితాను మండలాలలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో ఉంచడం జరిగిందని రైతులు పేర్లను చూసుకోవాలని తెలిపారు.

విద్యార్థుల అభివృద్ధే ఉపాధ్యాయులకు గుర్తింపు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విద్యార్థుల అభిమానాలే ఉపాధ్యాయుల పనితీరుకు గుర్తింపు అని ఉప్పలపాడులో పని చేసిన ఉపాధ్యాయులే దీనికి నిదర్శనమని సీ యస్ పురం ఎంఈఓ జె ప్రసాదరావు తెలిపారు. ఉప్పలపాడు స్కూల్ నందు పనిచేసి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్ళిన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కొండలరావు, రామకృష్ణ, సౌజన్యలకు సన్మాన కార్యక్రమం స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ రసూల్ అధ్యక్షతన జరిగింది. సిఎస్ పురం వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు చక్కగా పనిచేశారని, పాఠశాలకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు. సీ ఎస్ పురం ఎంఈఓ-2 రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పిల్లలు చక్కగా వినియోగించు కొని బాగా చదువు కావాలని కోరారు. కార్యక్రమంలో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, పీసీ కమిటీ అధ్యక్షురాలు గిద్దా ధనలక్ష్మి, గ్రామ పెద్దలు జయరెడ్డి, రాధాకృష్ణరెడ్డి, బుడే సాహెబ్, ఉపాధ్యాయులు కమ్మనేతి వెంకటేశ్వర్లు, ఖాజా రహంతుల్లా, జె యస్ ఆనంద్‌బాబు, అంతోని, రామయ్య, డి పున్నమ్మ, తోట శ్రీనివాసులు, పి మాలకొండయ్య, డి సుబ్బరాయుడు, హామద్, ఎలిక శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించేందుకే 'జగనన్న సురక్ష' : వరికూటి

విశాలాంధ్ర-సింగరాయకొండ : పేదలకు ఉపయోగపడే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలిపి సమస్య నుండి విముక్తి పొందాలని దీని కోసమే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని కొండపి నియోజకవర్గం ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి గడపగడపకు మన ప్రభుత్వం సమస్యలను తెలుసుకుంటూ ఇంకా సమస్యలు ఉంటే వెంటనే జగనన్నకి చెబుతాం అనే కార్యక్రమం ద్వారా నిజమైన లబ్ధిదారుడు పూర్తిస్థాయి లబ్ధి పొందడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. స్పందన కార్యక్రమం ద్వారా 99 శాతం పేద ప్రజలు తమ సమస్యలు తీర్చుకుంటుంటే ఆ ఒక్క శాతం సైతం పూర్తిస్థాయిలో పేద ప్రజలకు న్యాయం చేయాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సంచార జాతులు తమ సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ఈ పథకం ద్వారా జగనన్న ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను నూటికి నూరు శాతం పేద వర్గాలు లబ్ధి పొందడం కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సామంతల రవికుమార్‌రెడ్డి జిల్లా ప్రసార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు ఎంపీపీ శోభారాణి, సలీం భాష, శీలం రమణయ్య, పటేలు, శైలజ, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలోని 8 నియోజక వర్గాలలో భారీగా ఉన్న దొంగ ఓట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రకాశంజిల్లాలోని 8 నియోజకవర్గాల ఓటర్ల లిస్ట్‌లో ఉన్న అవకతవకలు సరి చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల లిస్ట్‌ల నందు ఓటర్ల చేర్పులు, తొలగింపులు ప్రక్రియలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. కొత్తగా ఓటు హక్కు కోసం వచ్చిన దరఖాస్తుల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్న పలుచోట్ల ఓటర్లను తిరస్కరిస్తున్నారన్నారు. వైకాపా అనుకూల ఓటర్లు మరణించినా, వివాహాలు చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి ఓట్లను అలాగే ఉంచుతున్నారు. వీటిపై తెదేపా నాయకులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తొలగించడం లేదన్నారు. ఒకే ఇంటి పేరుతో, ఒకే డోర్ నెంబర్‌తో అక్రమ ఓటర్లను చేర్పించియున్నారు. ఓటర్ల లిస్ట్‌లో డబుల్ ఎంట్రీలు ఉన్నాయి. మరణించిన వారి పేర్లను కూడా తొలగించలేదన్నారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులు ఇవన్ని కూడా అధికార పార్టీ కనుసన్నంలో జరుగుతూ దొంగ ఓటర్లతో ఓటర్ లిస్ట్‌లు తయారై ఉన్నాయన్నారు. ఒకే వీధిలో ఉన్న ఓట్లను ఒకే బూతు పరిధిలో ఉండాలని, ఒకే డోర్ నంబర్‌లో నివసించే ఓట్లను ఒకే సీరియల్లో నమోదు చేయాలని, ఓటరు జాబితాలో డోర్ నంబర్లు సక్రమంగా లేవు, వాటిని సరి చేయాలని, ఒకే డోర్ నంబర్లో వేలమంది ఓటర్లు నమోద్కై ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, కనిగిరి నియోజక వర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరశింహారెడ్డి, గిద్దలూరు నియోజక వర్గం ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండ పాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు.

అర్హులెవరు నష్ట పోకూడదు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హనుమంతునిపాడు మండలంలో అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధ్యక్షురాలు గాయం సావిత్రి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీటీడీ పాలక మండలి సభ్యులు మరియు శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గ్రామంలో నాయకులు ప్రజలకు అవగాహన కలిగించి ఎవరైతే ప్రభుత్వ పథకాలు అందడంలేదో వారిని వెంటనే గుర్తించి వారందరికీ అందే విధంగా సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు నాయకులకు ఎమ్మెల్యే బుర్ర ఆదేశించారు. ఈ సమావేశానికి రెబెల్ ఎంపీటీసీ తోపాటు మరో నలుగురు అధికారపార్టీ ఎంపీటీసీలు హాజరకాకపోవటం చర్చనీ యాంశంగా మారింది. అదేవిధంగా మండలంలో అసంపూర్తిగా మిగిలి పోయిన అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని ప్రజాప్రతి నిధులకు అధికారులకు ఆదేశాలిచ్చారు. మండల అభివృద్ధి అధికారి ఈశ్వరమ్మ,ఎమ్మార్వో హరిబాబు, వైస్ ఎంపీపీ కొదమల్ల బెంజిమెన్, మాజీ ఎంపీపీ గాయం బల రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య,సర్పంచులు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, భవనం కృష్ణారెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి,కత్తి రాజారావు, ఆదినారాయణ, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

మరో విద్యుత్ ఉద్యమానికి ప్రజలు సంసిద్ధం కావాలి

విశాలాంధ్ర-దర్శి : భారత కమ్యూనిస్టు పార్టీ దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ నిరసన ధర్నా జరిగింది. ఈ నిరసన ధర్నా కార్యక్రమానికి సిపిఐ పార్టీ దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ దర్శి నియోజకవర్గం కార్యదర్శి మాదపాకుల రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు సాగుతూ విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై భారం మోపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ము ప్రజల కళ్ళు గప్పి దొడ్డి దారిన సద్దుబాటు చార్జీలు భారం మోపుతున్నదని, స్మార్ట్ మీటర్లతో వినియోగదారులకు ముప్పు తీస్తున్నదని, సామాన్యులను దోచి, కార్పొరేట్ల జేబులు నింపుతున్నదని ధరలు పెంచ బోమన్న హామీని విస్మరించి సామాన్యులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడ్డి విరుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లు పాలకులు కుమ్మక్కై పోయారని, రెండు మూడు రూపాయలకు కొనల్సిన విద్యుత్తును బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలు కొట్టు కున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి కొటం శెట్టి హనుమంతరావు, సిపిఐ పార్టీ దర్శి నియోజకవర్గం కమిటీ సభ్యులు కల్లూరి చిన్న ఆంజనేయులు, సిహెచ్ అరుణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారున సర్దుబాటు, ట్రూ అఫ్ వినియోగ తదితర ఆరు రకాలుగా చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపుతుందని, స్మార్ట్ మీటర్లతో వినియోగదారులను మరో కరెంటుషాక్ రాష్ట్ర ప్రజల మీద పడుతుందని సిపిఐ జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి, సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి లు అన్నారు. విద్యుత్ తగ్గించాలని వామపక్షాలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో శుక్రవారం స్థానిక మమ్మీ డాడీ సెంటర్‌లో సిపిఐ, సిపిఎంల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాలపర్తి మస్తాన్ రావు, వి.సుబ్బారావు, ఆకుల మోహన్ రావు, నరసింహారావు, వెంకట్ రెడ్డి, సూరిబాబు, సిహెచ్ వెంకటేశ్వర్లు, కే శంకర్, పి రామయ్య పాల్గొన్నారు.

సాయిబాబా దేవస్థానానికి భూరి విరాళం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని దేవస్థానం వీధిలో పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా వెలుసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంనకు గురు పౌర్ణమిని పురస్కరించుకొని కెసిపి సిమెంట్ అధినేత్రి ఇందిరాదత్ 3 లక్షల రూపాయల విరాళమును అందజేశారు. శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తున్న కెసిపి సిమెంట్ అధినేత్రి ఇందిరాదత్ కు దేవస్థాన చైర్మన్ పబ్బతి వెంకటసుబ్బయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు 'బొల్లా' జయంతి

విశాలాంధ్ర-పామూరు : మాజీ జెడ్పిటిసి, మహాలక్ష్మి మిల్క్ డైరీ అధినేత, టిడిపి నాయకులు బొల్లా మాల్యాద్రి చౌదరి జయంతి వేడుకలు శనివారం స్థానిక టిడిపి కార్యా లయంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొంటారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు, బొల్లా మాల్యాద్రి చౌదరి అభిమానులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నారు.

అర్హులందరూ 'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి



విశాలాంధ్ర-పామూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు, ఎలాంటి రుసుములు లేకుండా 11 రకాల పత్రాలను అందించుటకు జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీపీ గంగసాను లక్ష్మీ హుసేన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మోపాడు గ్రామంలో వాలంటీర్స్ ఇంటింటా తిరుగుతూ జగనన్న సురక్ష సర్వేను ఎంపీడీవో వి శ్రీనివాసులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత ప్రామాణముగా సంక్షేమ పథకాలను అందించుటకు జగనన్న సురక్ష ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వైసిపి సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, ఖాదర్ భాషా, బోయోళ్ళ మాధవ,ప్రేం,గట్లా విజయ్ భాస్కర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్ల గుప్పిట్లోకి విద్యుత్‌రంగం

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని వామపక్షాల నిరసనలు

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ శుక్రవారం కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జి.పి.రామారావు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు యూనిట్ రూ.20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్‌కు మరో రూ.20 పైసలు చొప్పున మొత్తం ఒక యూనిట్‌కు రూ.80 పైసలు జనం నెత్తిన బండ వేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని విడనాడాలన్నారు. విద్యుత్తు రంగాన్ని ఆదాని వంటి పెద్ద కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, మన రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్యవసాయానికి అందించే మొత్తం విద్యుత్తు తయారు చేసే ఒప్పందం ప్రధాని చేసుకున్నారని విదేశాల బొగ్గు సరఫరా చేసేది బొగ్గు రవాణా చేసే ఓడరేవులు అధార్వేనని ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీ ఆదానే ప్రారంభించారని వారన్నారు. ఏఐటీయూసీ కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగం మొత్తం ఆదాని కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్ళిపోతుందని ప్రభుత్వాలు వారికి దోచిపెడుతున్నాయని అన్నారు. రాజకీయ అవినీతిపరులు, కార్పొరేట్లు సంస్థలు కుమ్మక్కై రెండు మూడు రూపాయల కొనాల్సిన విద్యుత్తును బహిరంగ మార్కెట్లో రూ.10 నుండి రూ.20 రూపాయలకు కొంటున్నారన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మళ్లీ భారం ప్రజలపై వేస్తారని, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తు ఎసరు పెట్టబోతున్నారని అన్నారు. ఆర్డీవో అజయ్ కుమార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జి గాయత్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ పవన్ కళ్యాణ్, జి తిరుపాలు, షరీఫ్, ఆర్ రామయ్య, అంమ్ముల్లా, ఇఫ్రాజ్, ఇమాంహుస్సేన్ , అంజమ్మ, చిన్నక్క, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు సిఎస్పురం సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిఎస్పురం బస్టాండ్ సెంటర్లో పెంచిన విద్యుత్తు ధరలను తగ్గించాలని టు ఆఫ్ చార్జీల పేరుతో పేద సామాన్యులపై నెలకు చార్జీల పేరుతో పేద సామాన్యుల నడ్డి ఇరుస్తున్నారని 60 మంది పార్టీ కార్యకర్తలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ మౌలాలి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు విస్మరించాయని, ఉచితాల పేరుతో పేద, సామాన్యులను మభ్యపెట్టి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రోలు డీజిల్ వంటగ్యాసు ఆర్టీసీ చార్జీలు పేదలకు అందని ద్రాక్షలాగా మారిపోయిందని మద్యం విడతలవారీగా రద్దు చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదని మద్యం వేరులై పారుతుందన్నారు. బస్టాండ్ సెంటర్ నుంచి పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా తాసిల్దార్ ఆఫీస్ చేరుకొని తాసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలిపి విద్యుత్తు బిల్లుల డిమాండ్లతో సిఎస్పురం తహసీల్దారుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సిఎస్పురం మండల ప్రధాన కార్యదర్శి ఎస్కెవై పెదమస్తాన్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎం వెంకట కొండయ్య, మండల జాయింట్ సెక్రెటరీ ఎస్ రమేష్, టు జాయింట్ సెక్రెటరీ గువ్వల నరసింహులు కె చిన్నల్లురయ్య, ఇళ్ల యేసు, వై రత్న, ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి అంటూ సీపీఐ సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డౌన్ డౌన్, పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తాశిల్దార్ కిరణ్‌కు వినతిపత్రం అందించారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి, సిపియం జిల్లా నాయకులు రఘురాం మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులను ఇప్పుడు చెల్లించమని ఇప్పుడు వినియోగ దారులపై మోపడం హేయమైన చర్య అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్లోనే వివిధ రూపాలలో బిల్లులు మోపడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వమే కరెంట్ అదనపు బిల్లులు విషయంలో చేసేది ఏమిలేకే వదిలేస్తే జగన్ మోహన్‌రెడ్డి తను చేయగలను నియంతల వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యక్తులు అయిన అదాని, అంబానీలకు విద్యుత్ కాంట్రాక్ట్ ఇచ్చి ప్రజలను దోచుకునే విధంగా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికీ అయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోకుంటే ఆందోళన తీవ్రం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బాణాల రామయ్య, పలుకురి రామయ్య, నియోజక వర్గ రైతు సంఘం నాయకులు రాజ రామయ్య, నాగేశ్వరావు మరికొందరు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని టంగుటూరు బొమ్మల సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఎం టంగుటూరు మండల కన్వీనర్ వేసుపోగు మోజెస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ విద్యుత్ భారాల పై జరుగుతున్న పోరు బాటలో అందరు కలసి రండి అని అన్నారు. మోడీ, జగన్ - బిజెపి, వైసిపి ఉమ్మడి బాదుడును తిప్పి కొట్టండి అని పిలుపునిచ్చారు. విద్యుత్ బాదుడు ఆపాలి అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు టీ. ప్రభాకర్, ఎంఎల్ పార్టీ నాయకులు పి. కోటేశ్వరరావు, న్యూడెమోక్రసి నాయకులు టీ. వెంకటరావు, సిపిఎం నాయకులు టీ. రాము, కే. శ్రీనివాస్, టీ. నారాయణరావు, ఎస్కె మీరాస్, జీ. అంకయ్య, సిసింద్రీ బాబు, ఎం.యానాది సుశీల, భాస్కర్, ఎస్కె శ్రీను పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మద్దిపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీలు అంటూ విద్యుత్ చార్జీలు పెంచి, మరోపక్క స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అంటూ సామాన్య ప్రజలను నిలువునా ముంచేందుకు ప్రయత్నం చేస్తుందని సిపిఎం మహిళ నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి అన్నారు. విద్యుత్ బారాలను ప్రతిఘటించాలని కేంద్ర వామపక్ష పార్టీల పిలుపుమేరకు స్థానిక మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయుటను వ్యతిరేకిస్తూ నినాదాలు చేస్తూ నిరసన, ధర్నా కార్యక్రమాన్ని వామపక్ష పార్టీ నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం జిల్లా మహిళా నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్‌కు 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్కు మరో 20 పైసలు ఆవిధముగా మొత్తానికి ఒక యూనిట్కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన బండ మోపిన విధానాలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోడివైఖరిని విడనాడాలని ఆమె అన్నారు. సిపిఐ నాయకులు పావులూరి అంజయ్య మాట్లాడుతూ విద్యుత్ రంగం మొత్తం ఆదోని కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్ళిపోతుందని ప్రభుత్వాలు వారికి దోచిపెడుతున్నాయని అన్నారు. అనంతరం మద్దిపాడు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవి ప్రకాష్ ను వామపక్ష పార్టీ నాయకులు కలసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దులూరి అంజయ్య, మండల సిపిఐ నాయకులు ఈసా రామకోటయ్య అంజయ్య నగర్ శాఖ కార్యదర్శి అంగలకుర్తి వెంకటరావు, పెద్ద కొత్త పల్లి శాఖ సహాయ కార్యదర్శి నాతాని కొట్లింగం, కాకి జాలయ్య, పావులూరి అంజయ్య, మండల సీపీఎం కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు, సుబ్బారావు మాస్టారు, వెంకట రామిరెడ్డి, కాసిం, రిటైర్డ్ ఉద్యోగి సుబ్బారావు, వామపక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మార్కాపురం : విద్యుత్ చార్జీల పెంపును, ట్రూ ఆఫ్ చార్జిలను రద్దు చేయాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంపాదించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా శుక్రవారం పట్టణంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ డివిజనల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి దగ్గుబాటి సోమయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ ఖాసిం, వై.వెంకటరెడ్డి, యం వెంకయ్య, పట్టణ సిపిఐ కార్యదర్శి చితారి పెద్దన్న, నాయకులు గుండాల కాశయ్య, సీపీఎం నాయకులు డీకేఎం రఫీ, జవ్వాజి రాజు, పి రూబెన్, షేక్ నన్నేసా, ఏనుగుల సురేష్ కుమార్, రాజేశ్వరి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను, ట్రూ అప్ చార్జీలను, సర్ చార్జీలని ఉపసంహరించుకోవాలి అని శుక్రవారం సింగరాయకొండలోని కందుకూరు రోడ్డు సెంటర్లో కె నాంచార్లు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు . ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి కె వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటతప్పి కరెంట్ చార్జీలు 50 వేల కోట్ల రూపాయలు భారాన్ని ప్రజల పైన వేయడానికి సిద్ధపడినారు. తక్కువ ధరకు కరెంటు దొరుకుతున్నప్పటికీ అధిక ధరకు మార్కెట్లో కరెంటును కొనుగోలు చేయడానికి పూనుకున్నాడు..అదాని కంపెనీలతో కుమ్మక్కై షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కు స్మార్ట్ మీటర్ల టెండరు అప్పజెప్పడం జరిగింది. ,వెయ్యి రూపాయలు కట్టిన వారు ఐదు వేల రూపాయలు, రెండింతలు మూడింతలు కరెంట్ చార్జీలు పెరిగినాయి. కావున పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాము, రామూర్తి, సిపిఐ మండల కార్యదర్శి డి బాలాజీ, బలరాం, వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ డేమోక్రసి నాయకులు బాబురావు, సిపిఐ ఎంఎల్ నాయకులు సుల్తాన్ బాషా, ఆటో యూనియన్ నాయకులు జిలాని, మాధవరావు, ప్రసాద్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందాలనేది సీఎం జగన్ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక నిర్ణయం తీసుకునే ముందు నాయకునికి నిబద్దత, గట్స్ ఉండాలన్నారు. అలాంటి దమ్మున్న నాయకుడు జగనన్న మదిలో నుంచి వచ్చిన కొత్త పథకం జగనన్న సురక్ష అన్నారు. ఇప్పటికే ఎన్నో పథకాలు ప్రజలకు అందుతుండగా ఇంకా ఎక్కడైనా మిగిలిపోయిన ప్రజల సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరించేందుకే జగనన్న సురక్ష అన్నారు. రెవిన్యూ, ఇతర పలు సర్టిఫికెట్ లను ప్రజలకు ఉచితంగా అందుంచాలనేది జగన్ లక్ష్యమన్నారు. గతంలో జన్మభూమి కమిటీ ల పేరుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. అంతటా అవినీతి కారణంగా ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. గతంలో చంద్రబాబు తనకు ఓటు వేయకుంటే నేను వేసిన రోడ్లమీద నడవవద్దు అని నిస్సిగ్గుగా అన్నారు. కానీ జగనన్న పారదర్శక పాలనతో తనకు ఓటు వేయకపోయినా, అర్హత ఉంటే చాలు పథకాలు అందాలని ఆదేశిస్తున్నారు. జగనన్న సురక్ష ద్వారా రోజుమార్చి రోజు ప్రతిరోజూ రెండు సచివాలయాలు చొప్పున అధికారుల బృందం సందర్శిస్తున్నారు. దేశంలోనే గొప్ప కార్యక్రమం గా ఇది నిలవబోతోందన్నారు. గడప గడప కు మన ప్రభుత్వం , జగనన్న కు చెబుదాం ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవుతు జవాబుదారితనం కు నిదర్శనంగా నిలుస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఇంకా పథకాల పరంపర కొనసాగుతుందన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డీటీ

విశాలాంధ్ర-టంగుటూరు : మండలం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీలార్ శ్రీనాథ్ శుక్రవారం నూత నంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో పొదిలి ఆర్‌డిఓ ఆఫీస్‌లో పనిచేస్తూ బదిలీపై నూతనంగా టంగుటూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీలార్ బాధ్యతలు స్వీకరించారు.

ఉచిత పంటల బీమా

విశాలాంధ్ర-పీసీపల్లి : ఖరీఫ్ సీజన్ 2022 సంవత్సరానికి సంబంధించి వైయస్సార్ ఉచిత పంటల బీమా జాబితాల ప్రదర్శనను ఈనెల 28 తారీకు నుండి వచ్చే నెల 3 వ తారీకు వరకు మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించబడుతుందని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలియజేశారు. మండలంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టంలో భాగంగా 14 మంది రైతులకు రూ 220452 రూపాయలు పంటలు వేసి దిగుబడుకులు రాక నష్టపోయిన 3788 మంది రైతులకు 19 కోట్ల 34 లక్షల 76 వేల 887 రూపాయలు క్లెయిమ్ అయినట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు.

మార్కాపురం చేరుకున్న 'కందుల'

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం సాయంత్రం మార్కాపురంలోని తన నివాసానికి చేరుకున్నారు. గత నెల 15వ తేదీ మార్కాపురం నుండి హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యమమైన గురిజేపల్లి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయాలై హైదరాబాదులో వైద్య చికిత్స పొందిన విషయం తెలిసిందే. అనంతరం 45 రోజుల తరువాత హైదరాబాదు నుండి కందుల నారాయణరెడ్డి బుధవారం సాయంత్రం మార్కాపురం చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కందులకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, పట్టణపార్టీ అధ్యక్షులు ఎస్‌కే మౌలాలి, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ఆయన బంధు మిత్రులు ఘన స్వాగతం పలికారు.

మాజీ జడ్పీటీసీ పర్రె మృతి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మాజీ జడ్పీటీసీ పర్రె కేశవులు శుక్రవారం నాడు మృతి చెందాడు. వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కొండేపి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయనకు నివాళులర్పించారు.

మానవతా స్వచ్ఛంద సంస్థ వితరణ

- ప్రభుత్వ వైద్యశాలకు వీల్ చైర్ బహూకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు ఉచితంగా వీల్ చైర్‌ను అందించడం జరిగింది. కనిగిరి మానవత అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసరావు ఈ వీల్ చైర్‌ను

బహూకరించారు. ఈ కార్యక్రమంలో మానవతా మార్కాపురం శాఖ అధ్యక్షురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, మానవతా డైరెక్టర్ బోర్డు మెంబర్ పివి కృష్ణారావు, విశ్రాంత అధ్యాపకుడు రాధాకృష్ణారావు (పిఆర్ కె) హాస్పటల్ సూపరింటెండెంట్ సుబ్బారెడ్డి, హాస్పటల్ సిబ్బంది మరియు శ్రీనివాస్ సింగ్, వలి, దాసు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరా కళాశాలలో నేషనల్ లెవెల్ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ అండ్ టెక్నాలజీలో అత్యాధునిక పద్ధతులు అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన కాన్ఫరెన్స్ శుక్రవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్‌లు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ హనుమారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడే ఇటువంటి జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించడం చాలా ఆనందించాల్సిన విషయమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ మాట్లాడుతూ కాలేజీలో రెండు రోజులపాటు జరిగిన ఈ కాన్ఫరెన్స్ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ పద్ధతులలో జరిపామని, ఆఫ్లైన్ పద్ధతిలో కళాశాలలో 150 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు, ఆన్లైన్ నందు 50 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు వారి యొక్క పేపర్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, సత్యవాణి, పుష్పలత, అధ్యాపకులు గంగరాజు, మల్లేష్, మంత్రు నాయక్, బాలచంద్రనాయక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

వరి వంగడాల ఎంపికలో జాగ్రత్త

విశాలాంధ్ర-తాళ్లూరు : మన నేలలను బట్టి వరి వంగడాల ఎంపికలో తగిన జాగ్రత్తలు పాటించినట్లయితే అధిక దిగుబడిన సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని శివరామపురం గ్రామంలో క్షేత్ర పర్యటన సందర్భంగా ఆయన వరి నాట్లు వేసే క్షేత్రాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుల పాల్గొన్నారు.

చదువుకు సాయం

విశాలాంధ్ర-తాళ్లూరు : నిరుపేద విద్యార్థులకు చదువును కొనసాగించడానికి తల్లపురెడ్డి ఫౌండేషన్ వారు చదువు సహాయం అందిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని గంగా హై స్కూల్ డైరెక్టర్ ఎం మధుబాబు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామం లో గల గంగా హై స్కూల్ నందు శుక్రవారం నిరుపేద

విద్యార్థులైన చిన్నపురెడ్డి చరణ్‌రెడ్డి, చిన్నపురెడ్డి చైతన్యరెడ్డిలకు చదువు సాయం కింద తల్లపురెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15000 రూపాయలు ఆర్థిక సహాయం చెక్కులను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగా హై స్కూల్ డైరెక్టర్ ఎం మధుబాబు మాట్లాడుతూ ప్రైవేటు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఇలాంటి సహాయాన్ని అందించి ఆదుకోవడం గొప్ప విషయమని అన్నారు. ఇంకా ఎవరైనా పేద విద్యార్థులు చదువు కొనసా గించడంలో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లయితే తగిన సమాచారం అందించి సహాయం అందించడంలో తోడ్పాటు అందించాలని తల్లపురెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ ఏ ప్రశాంత్ రెడ్డి, కో ఫౌండర్ శివ శంకర్ రెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరో డైరెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సందర్శించిన ఎంఈఓ-2

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఉన్నత పాఠశాలలో మండలంలోని పెదారికట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఎంఈఓ 2 బరిగే నరసింహారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పుస్తక సమీక్ష నమూనా పాఠ్యాంశాలు బోధనోపకరణాలు తయారీపై వివరించారు. పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాంప్లెక్స్‌ల చైర్మన్లు సుజాత కోటిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌ను కలిసిన దళిత సంఘనాయకులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండల ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ తలారి దేవప్రసాద్ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో నియమితులయ్యారు. శుక్రవారం దళిత సంఘ నాయకులు రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాదిగ మహానాడు దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ గట్టుపల్లి

ప్రసాద్ మరియు ఎస్టీ సంఘ నాయకులు(యానాది) బండి రామాంజనేయులు కలిశారు. వారు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకి నిష్పక్షపాతితంగా ఓటర్లను కలుపుకొని రాబోయే ఎలక్షన్లలో నీతి నిజాయితీగా పనిచేస్తారని ఆకాంక్షిస్తున్నాము వారు అన్నారు.